క్లుప్తంగా

మిరప తోటల పరిశీలన



మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో మిరప తోటలను మండల వ్యవసాయ అధికారి అట్టె సుధాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప తోటల్లో పైభాగం, కింది భాగంలో ముడతతో పాటు సర్కొస్పోర ఆకుమచ్చ తెగులను గమనించినట్లు సుధాకర్ తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

నియామకం



కాటారం: మండలంలోని చిద్నెపల్లి గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మంతెన రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్‌తో పాటు వెంకటస్వామి, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఊర వెంకటేశ్వరరావు, వంగళ రాజేంద్రాచారి, అశోక్‌కు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం: కాటారం 33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈఈ మేఘనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం, ధన్వాడ సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం



చిట్యాల: మండల కేంద్రానికి చెందిన ముసాపూరి రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి తోటి ప్రైవేట్ టీచర్స్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్ ఎండీ రాజమహ్మద్ కలిసి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమేష్, సంపత్‌కుమార్, పరమేశ్వరీ, సునంద, తేజస్విని, శైలజ, రేణుక, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



భూపాలపల్లి రూరల్: మండలంలోని మోరంచపల్లి గ్రామ వరద బాధితులకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి శుక్రవారం దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కరుణాకర్‌రావు, లక్ష్మణ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, వీరేశం, రాంబాబు, విజయ్‌కుమార్, ప్రభాకర్, సదయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెంకు చెందిన కావిరి మాణిక్యం ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ కావిరి పద్మ శుక్రవారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. కావిరి పోలయ్య, బక్కయ్య, వెంకటయ్య, కావిరి చిన్నికృష్ణ, సుధాకర్, సమ్మయ్య, కుమ్మరి దుర్గరావు, నాగమల్లయ్య, దుర్గం సమ్మయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



కాటారం: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు



మహదేవపూర్: అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది

కాటారం: సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు సుమన్, గీత సూచించారు. మండలంలోని బొప్పారం, మండల కేంద్రంలోని గంటగూడెంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామంలో పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని వడపోసి తాగడంతో పాటు ఇంటి పరిసరాల్లో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు శ్యామల సుజాత, ఆశాలు రాజేశ్వరీ పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని కిష్టరావుపేట గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది 30 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగాన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మషుక్ అలీ, సత్యనారాయణ, ఎఎన్‌ఎంలు సుజాత, లావణ్య, కణకదుర్గ, శైలజ, ఆశాలు శ్రీదేవి, సారక్క, స్వప్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



వెలిశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

టేకుమట్ల: మండలంలోని వెలిశాల నవచైతన్య ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాం మధు, ఉపాధ్యాయులు నారాయణ, రాజేశ్వరీ, సుమలత, ప్రయాంక, నితీష్, చైతన్య, నాగమణి, సుజాత, చిరంజీవి, స్వరూప పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల సాయివాణి విద్యానికేతన్ పాఠశాలలో ముందుస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగు, రంగు పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఆటపాటలతో కలిసి అడారు. వేడుకల్లో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ సంపత్‌రావు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి



మాట్లాడుతున్న బాపిరెడ్డి దంపతులు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలో తన భూమిని బలవంతంగా తీసుకొని హరితహోటల్ నిర్మాణం చేపట్టారని న్యాయం చేసి ఆదుకోవాలని బాధితుడు రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఏనగందుల బాపిరెడ్డి దంపతులు అధికారులను కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. తన ఐదు ఎకరాల విలువైన భూమిని బలవంతంగా లాక్కొని హరిత హోటల్ నిర్మించారని, మరో రెండు ఎకరాల భూమిలో హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు వీవీఐపీ గెస్ట్‌హౌస్ నిర్మాణం కూడా చేపట్టబోతున్నారన్నారు. తనకు ఉన్నఫలంగా ఏడు ఎకరాల భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవడంతో తన కుటుంబం రోడ్డున పడాల్సి వచ్చిందన్నారు. తనకు ప్రత్యామ్నాయంగా భూమికి బదలు భూమిని చూపించాలని, నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ మేరకు అప్పటి మాజీ మంత్రి చందులాల్‌కు పలుమార్లు విన్నవించుకోగా ఆయన అధికారులకు పరిహారం చెల్లింపుపై ఆదేశాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు. తన ఉన్న రూ.లక్షల విలువైన భూమిని స్వాధీనం చేసుకోవడంతో న్యాయం చేయాలని మంత్రులు, అధికారుల చుట్టూ ప్రదక్షణ చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు.

రైతులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఈఈఐ డైరెక్టర్ జగన్‌మోహన్

మహాముత్తారం: మండలంలోని పోలారం గ్రామంలో ఎక్స్‌టెషన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ (ఈఈఐ) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎవర్‌గ్రీన్ ఎనర్జీ ఎంటర్ ప్రైజెస్(ఈఈఈఐపీఎల్)నాబార్డు సహకారంతో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. రైతు సంఘాల ఏర్పాటు చేయడం, మట్టి నమూనాల పరీక్ష, వాతావరణ వ్యవసాయసూచనల గురించి వివరించారు. రైతు శిక్షణ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలతో చర్చించడం మొదలైన సేవల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈఐ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ యం.జగన్‌మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరిష, ఈఈఈ ఐపీఎల్ (సీఅండ్ యండీ)ప్రసాద్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఏటీటీసీ కోఆర్డినేటర్ దిలిప్‌కుమార్, నాబార్డుఏజీఎం చంద్రశేకర్, శాస్త్రవేత్త విశ్వతేజ, పవుసంవర్తకశాక ఏడీఏ శ్రీదేవి, ఏఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'విమర్శించే హక్కు లేదు'

వాజేడు: తనను విమర్శించే హక్కు సీపీఎం పార్టీకి లేదని గోడ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద గిరిజనుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటున్న పార్టీ నాయకులు 1/70 చట్టాన్ని అమలు చేసేందుకు పోరాటం చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు గిరిజనేతరులకు ఎలా ఇస్తారని ప్రశ్నించడం తప్పెలా అవుతుందన్నారు.

కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్‌గా ప్రభాకర్

కన్నాయిగూడెం: కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్‌గా దుర్గం ప్రభాకర్‌ను నియమించారు. ఎమ్మెల్యే సీతక్క ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు



రేగొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

టేకుమట్ల/మొగుళ్లపల్లి/చిట్యాల: తెలంగాణ తొలి శాసన సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కత్తి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అలాగే రేగొండలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిట్యాలలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతల రమేష్ ఆధ్వర్యంలో, మొగుళ్లపల్లిలో మండల నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. టేకుమట్లలో జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, గునిగంటి మహేందర్, పోతనవేని ఐలయ్య, శ్రీనివాస్, స్వర్ణలత, విజయ, గందం వజ్రసారయ్య, దొడ్ల కోటి, రేగొండలో లెంకల రాజిరెడ్డి, బోయిని వినోద్, జంగేటి నరేష్, వెంకన్న, వావిలాల రమేష్, గోపు బిక్షపతి, సూర నర్సింగరావు, అన్నారపు రాజు, బూర్గుల ప్రభాకర్, శివ, రంజిత్, మొగుళ్లపల్లిలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, సీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాలలో మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ కాట్రెవుల సాయిలు, నాయకులు పుల్లూరి సతీష్, కిరణ్, అశోక్, రాజమల్లు, శ్రీకాంత్, శీదేవి పాల్గొన్నారు.

పరామర్శ

ములుగు రూరల్: ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన రాసమల్ల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే ధనసరి సీతక్క పరామరి

కేసు నమోదు

ఏటూరునాగారం: భూ వివాదంలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సమీప బంధువులు విజయ్, కుమారస్వామికి భూమి పంపకాల వద్ద గట్టు పంచాయతీలో భూ తగాదాలు వచ్చాయి. ఈ క్రమంలో శుక్రవారం బట్టు విజయ్, అతడి కుటుంబ సభ్యులు కుమారస్వామిపై దాడి చేయగా తలపై తీవ్ర గాయమైంది. కుమారస్వామికి గాయం కావడంతో దాదాపు 30 కుట్లు పడ్డాయి. ఈ విషయంపై బాధితుడు కుమారస్వామి పోలీస్‌స్టేషన్‌లో విజయ్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తాం..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ మధు

వెంకటాపురం(కె): భద్రాచలం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. శుక్రవారం మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో గతంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈ సారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌ను గెలిపిచాలని కోరారు. అనంతరం పలు పార్టీల నాయకులు పార్టీలో చేరగా పార్టీ కండువాలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడవర్తి నర్సింహామూర్తి, ముడుంబా శ్రీనివాస్, గుడపాటి శ్రీనివాసరావు, సతీష్, చిడెం రవి, తదితరులు ఉన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య

మంగపేట: విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని, శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్‌డే వేడుకలను ప్రిన్సిపాల్ వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరంలో కాలేజీలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ, అనిల్‌కుమార్, రవీంద్రనాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చూపు కాంగ్రెస్ వైపు..

ఎస్ఎస్‌తాడ్వాయి: నియోజకవర్గ ప్రజలంత కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బాగే నర్సింహులు ఆధ్వర్యంలో మండలంలోని దామెరవాయి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పర్షిక నాగరాజు, నుశెట్టి నరసింహులు, పునేం కృష్ణ, కుర్సం రమేశ్, ఆశం భూలక్ష్మి, అన్నలి ఎర్రక్క, కుర్సం సుగుణ, మోరే సాంబశివరావు, ఇటికారి రఘమయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని డబ్బులు పంచిన కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు. బీఆర్ఎస్ నాయకుల మోసపూర్తి మాయమాటలను ప్రజల నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా సీనియర్ నాయకుడు అరెం లచ్చుపటేల్ ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సునీత

మొగుళ్లపల్లి: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. నగదు, మద్యం అక్రమంగా రవాణా చేస్తే వెంటనే సీజ్ చేస్తామన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ ఎవరూ నగదును తీసుకువెళ్లరాదని, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చేపట్టినా, ఎన్నికల నియామవళిని పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిరంతరం గస్తీ నిర్వహిస్తూ మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ వీరస్వామి, ఏఎస్సై ప్రకాశ్, ఆర్ఎస్ఐ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న ఎక్సైజ్ సీఐ ప్రశాంతి

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామంలో గుడుంబా స్థావరాలపై, బెల్ట్‌షాపులపై ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 30 లీటర్ల గుడుంబా, 3 బీర్లు స్వాధీనం చేసుకోని 1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ప్రశాంతి తెలిపారు. అలాగే నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఆమె వెల్లడించారు. గుడుంబా, అక్రమ మద్యం అమ్మేవారి, నిల్వ ఉంచే వారి సమాచారం పోలీసులకు అందించాలని గ్రామస్తులకు సూచించారు. అక్రమంగా గుడుంబా, మద్య విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొనారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణరావు

రేగొండ (గోరికొత్తపల్లి): కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ గ్యారంటీలతో బీఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, సూదనబోయిన ఓంప్రకాష్, ప్రభాకర్, ప్రేమాజీ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే అమలు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

భూపాలపల్లి రూరల్: అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని టీపీసీసీ సభ్యుడు చల్లూరు మధు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మధు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, 21వ వార్డు కమిటీ అధ్యక్షుడు నోముల నారాయణ, పార్టీ నాయకులు మంతెన సాంబయ్య, నగావత్ ప్రభాకర్, ప్రతాప్, కిష్టయ్య, పిక్కల సారయ్య, షేక్ ఇజాజ్, కంచర్ల సదానందం, నగునూరి రజినీకాంత్ గౌడ్, బొతు రాజేష్, బొతు రమేష్, నగవత్ ప్రతాప్, దిలీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్సై ఓంకార్‌యాదవ్

ఎస్ఎస్‌తాడ్వాయి: రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ అన్నారు. ఎస్పీ గౌష్ ఆలం, జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళిపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ఉండటంతో రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకూడదన్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. సోషల్ మీడియాలో అనవసర పోస్టులు, వ్యక్తిగత విమర్శలు చేసుకోకూడదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై పోస్టర్స్, వాల్ రైటింగ్ రాయకూడదన్నారు. పార్టీ కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో వేరొక పార్టీ వారు అడ్డుకోవద్దన్నారు. ఓటు హక్కు పవిత్రమైనది సక్రమంగా వినియోగించుకోవాలి. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

గర్భిణులకు పోషకాహార కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

వాజేడు: మండల పరిధిలోని కృష్ణాపురం, చంద్రుపట్ల గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గర్భిణులకు పోషకాహార కిట్లను కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సూపర్ వైజర్ లక్ష్మి, ఏఎన్‌ఎం సుమలత చేతుల మీదుగా విటమిన్ టాబ్లెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు ఆకుకూరలు ఎక్కువగా తీనాలని తెలిపారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజు, వెంకటాపురం(కె), వాజేడు మండలాల కోఆర్డినేటర్లు హనుమంత్, కామేష్, సిబ్బంది ప్రశాంత్, నరేష్, స్వరూప, ఇందిర, పద్మ, ఉష, రమాదేవి, భాస్కర్, ప్రసాద్, సుజల ఉన్నారు.